స్రవంతి నెం: 13లో ఇచ్చిన "విడాకులిచ్చినా మేం ఒకే ఇంట్లో ఉంటామండీ" అన్నాడు సాగర్ లాయర్‌తో. వాక్యం ఆధారంగా రాసిన కథలు

చెప్తాను. నేను భార్యగా ఓడిపోయాను, నా లోని స్త్రీ చేతుల్లో:" అంటూ సంతకాలు చేసిన పేపర్లు లాయర్ చేతికి అందించింది.

అర్థమైనట్లుగా తల ఊపాడు లాయర్. అన్నాడు "రేపు ఫైల్ చేస్తున్నాను మీ పిటిషన్ మీ అంగీకార సమన్లు తీసుకొని కోర్టుకి రాకపోతే ఎక్స్‌పార్టె అవుతుంది. దట్సాల్."

కాసేపు ఆ గదిని మౌనం పరిపాలించింది. తర్వాత లాయర్ అన్నాడు. "మీరు అన్నీ ఏర్పాట్లూ చేసుకున్నారా? వేరే ఇళ్ళు వగైరా!"

"విడాకులిచ్చినా మేం ఒకే ఇంట్లో ఉంటామండీ!" అన్నాడు సాగర్ లాయర్‌తో. లాయర్ ఆశ్చర్యంగా సాగర్ వైపు చూశాడు.

"అవునండీ నిన్న ఒక మాట చెప్పాను. గుర్తుందాండీ! మా అమ్మంటే నాకు ప్రాణమని. ఒక్కగానొక్క కొడుకుని. నా కాపురం ఇలా డిస్టర్బ్ కావటం ఆమె భరించగలదో లేదో? అందుకే వాసంతిని కొన్నాళ్ళు నటించమని రిక్వెస్ట్ చేశాను. నా భార్యగా నటించమని! మా అక్క ఖరగ్‌పూర్లో ఉంటుంది. కొన్నాళ్ళలో ఆమెను ఎలాగో, అక్కడికి పంపేస్తాను. అప్పటి దాకా మేం కలిసే ఉంటాం" అతడు ఆ మాటల్ని ఎంతో తేలిగ్గా చెప్పాలని చిరునవ్వుతో అలంకరించి చెప్పాడు. కానీ విషాదం ధ్వనించక మానలేదు.

"ఎప్పుడూ ఇంతే సాగర్‌గారూ! ఒక సంసారం విచ్ఛిన్నం అయితే ఇలాంటి విషాదాలు ఎన్నో!" బాధపడుతూ అన్నాడు లాయర్.

"అత్తయ్య గారిని తలుచుకుంటే దాలు, అప్రయత్నంగానే కళ్ళు చెమర్చుతున్నాయి నాకు.... షి వాజ్ మై మదర్ రాదర్ దాన్ బియింగ్ ఎ మదరిన్లా" వాసంతి కంఠంలో శోకం శ్రుతి పలికింది.

"గుడీవినింగ్ ఎవ్రిబడీ." అందరూ గుమ్మం వేపు చూశారు.

రాఘవ నిలబడి ఉన్నాడు.

లోపలికి వచ్చి కూర్చుంటూ అన్నాడు: "ఐయాం ది సోకాల్డ్ రాఘవ. మీతో వేరే విషయం మాట్లాడదామని వచ్చాను లాయర్ గారూ, కానీ ఇక్కడి సన్నివేశం.... సర్లే పోనీండి కానీ, మీరు ఎల్లుండి దాకా వాసంతి పిటిషన్ కోర్టులో వెయ్యొద్దు. వాళ్ళిద్దరూ మళ్ళీ ఆలోచించుకుంటారు. "మధ్యలో ఏదో చెప్పబోయిన సాగర్ని వారించుతూ మళ్ళీ అన్నాడు.

"తల్లి విలువ, భార్య విలువ నాకు తెలుసు సాగర్! నేనిప్పుడు మీకు ఏ లెక్చర్ ఇవ్వదలుచుకోలేదు. జస్ట్ ఎల్లుండిదాకా ఆలోచించండి మీ ఇద్దరూ మళ్ళీ. దెన్.... యాజ్ యూ ప్లీజ్ ఏమంటావు వాసంతి?"

వాసంతీ మాట్లాడలేదు. సాగర్ కూడా మౌనం వహించాడు. వారి మౌనం, వారి అంగీకారంగా భావించిన లాయర్ కూడా అన్నాడు "ఎల్లుండి రండి!" అని.

కానీ వారిద్దరూ మళ్ళీ లాయర్ దగ్గరికి వెళ్ళలేదు. ఎందుకంటే, ఆ మర్నాడే రాఘవ రైలు క్రిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.

**–శ్రీశైలమూర్తి**
**(హైదరాబాద్)**

# సంగమం

"మీరొక్కసారిఆలోచించండి మీరుచేస్తున్న పని సరైనదో కాదో, తర్వాత ఆలోచించుకొనే వ్యవధికూడా ఉండదు" విడాకుల కోసంవచ్చిన సాగర్‌కేసి చూస్తూ అన్నాడు లాయర్ పద్మభూషణ్.

"మరింక ఆలోచించడానికేం లేదు. మేం బాగా ఆలోచించుకొనే ఈ నిర్ణయానికి వచ్చాం" అన్నాడు సాగర్ దృఢంగా.

"సరే అయితే ఇక్కడ సంతకంచెయ్యండి" అంటూ కాగితాలందించాడు.

"కానీ ఒక చిన్న అభ్యర్థన" అన్నాడు సాగర్ సంతకం చేస్తూ.

"ఏమిటది"

"విడాకులిచ్చినా మేం ఒకే ఇంట్లో ఉంటామండీ" అన్నాడు సాగర్ లాయర్‌తో అభ్యర్థనగా.

"ఎందుకలాగ" విస్మయంగాఅడిగాడు పద్మభూషణ్.

"ఎందుకంటే ప్రస్తుతం మేం అద్దె ఇంట్లో ఉంటున్నాం. మళ్ళీ ఇంకోఇల్లు ఈ హైదరాబాద్ మహానగరంలో దొరకడం చాలా కష్టం అందుకే విడాకులిచ్చినా ఒకే ఇంట్లో ఉంటాం' వివరించాడు సాగర్.

"ఓకే....ఓకే" అన్నాడు పద్మభూషణ్ నవ్వేస్తూ.

* * * *

అలవాటుగా ఆఫీస్ నుండి వచ్చి నిస్సత్తువగా సోఫాలో కూలబడిపోయాడు సాగర్.

భర్తకి కాఫీకప్పు అందించింది సారిక.

"ఓహో అద్భుతం" అన్నాడు సాగర్ కాఫీ సిప్‌చేస్తూ.

అప్పుడుగానీ తెలియలేదు ఇద్దరికి వాళ్ళెంత పొరబాటు చేసారో. సాగర్ పరుగులాంటి నడకతో గదిలో దూరి తలుపేసుకున్నాడు.

ఎన్నిమిదయ్యింది....

"ఏవండీ! భోజనానికి రండి" కేకేసింది సారిక.

తలుపు తీసుకొని రాబోయిన సాగర్‌కి అంతలోనే గుర్తొచ్చింది. రోజూలాగ కాక ఈరోజే ఇద్దరూ వేరయిపోయారని. అందుకే షర్టుతొడుక్కుని హోటల్ వేపు నడిచాడు.

* * * *

'ఇంకో పదిరోజుల్లోమీకు విడాకులొచ్చేస్తాయి' అన్నాడు పద్మభూషణ్ సాగర్‌తో.

"సార్! మాకు విడాకులొద్దు" అన్నాడు సాగర్.

"వాట్! వద్దా? మరారోజు విడాకులెందుకు కోరుకున్నారు. ఇప్పుడొద్దంటున్నారు. అంతా మీఇష్టమేనా? అయినా ఆరోజేచెప్పాను మరొక్కసారి ఆలోచించుకోమని"

"అవుననుకోండి గానీ మేం ఇద్దరం ఒకర్నొదిలి ఇంకొకరుండలేం. ఈ విషయాన్ని గ్రహించకుండా ఏవో మనస్పర్థలొచ్చాయని విడాకులు కోరుకున్నాం.... గానీ ఇప్పుడొద్దంటున్నాం.... అయినా ఇప్పుడు విడాకులొద్దనేఅవకాశం లేదా" అన్నాడు సాగర్.

"ఒక విధంగా అయితే ఉందోయ్"అన్నాడు పద్మభూషణ్ సాలోచనగా.

"ఎలాగసార్!" ఆత్రంగాఅడిగాడు సాగర్.

"రేపు మీరిద్దరూ నన్ను డిన్నర్‌కి ఆహ్వానించండి చాలు"

"సార్! ఏమిటిది" ఎగ్జయిటింగ్‌గా అరిచాడు సాగర్.

"అవునోయ్ నేనింకా మీ విడాకుల గురించి కోర్టుకెళ్ళలేదు. అవి నావద్దనిక్షేపంగాఉన్నాయి. ఆ రోజు మనస్పర్థలొచ్చాయని విడాకులు కోరుకుంటూ నా దగ్గర కొచ్చినప్పుడేనేను గ్రహించాను మీరిద్దరూ మళ్ళీ కలుస్తారని. అందుకే ఆ కాగితాలు కోర్టుకి పంపలేదు".

"సార్ మీకు కృతజ్ఞతలెలా చెప్పాలో తెలియడం లేదు" అన్నాడు సాగర్ పద్మభూషణ్‌తో.

"ఓ పిల్లణ్ణి కని" అన్నాడు పద్మభూషణ్.

**ఎస్. వేణుగోపాల్‌–కుమార్**
**(విజయనగరం)**

## ఓ కథ రాయండి

ఈ క్రింద ఇచ్చిన వాక్యాన్ని కథలో ఎక్కడయినా ఉపయోగించి అచ్చులో అరపేజీ మించకుండా ఓ కథని రాసి వెంటనే పంపండి. ప్రచురణార్హమైన కథా రచయితలకి పారితోషికం పంపబడుతుంది.

"అంత దారుణంగా అమ్మనెలా చంపగలిగావు నాన్నా?" ఎక్స్ట్రీముమధ్యా అడిగింది కరుణ తండ్రిని.